www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 3 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 07 , పేజీలు : 12 వెల:రూ. 5/-

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 02:**
సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులతోపాటు, బిజెపి కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తెలంగాణ వస్తే తమ



# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

*తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.*

- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి





**గన్పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి**

**ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ**

**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శు భాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో





# రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

- ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు
- నేటి నుంచి (3వ తేదీ) 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి
- రెవెన్యూ అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

- అవతరణోత్సవంలో మ ంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట,జూన్2(ఆర్ఎన్ఎ):**
బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట

## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

- మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సిఎం రేవంత్




**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ



**న్యూఢిల్లీ,జూన్2( వెలుతురు):**
అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ

## రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

- 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి
- తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు జూన్ 02:**
తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలు సహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్




**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

- కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు
- మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం
- ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది
- పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ
- కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,జూన్2( వెలుతురు):**
పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య



## తెలంగాణ అవతరణ దినోత్సవం

- శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని
- అమిత్ షా, చంద్రబాబు



**న్యూఢిల్లీ,జూన్2( వెలుతురు):**
రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

బతుకులు మారుతాయని అనేక కలలుగని రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ ప్రజల బతుకులు ఎలాంటి మార్పు లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అఅధ్యక్షులు. బ్రహ్మానంద్. వేద వ్యాస్. జోగు రవి. బెన్సెన్ రెడ్డి.లాలా మున్నా. దయాకర్. రవి రెడ్డి. జ్యోతి స్వప్న. సాయి స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు..

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు-న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ- ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

## రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని విమర్శించారు. "లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే 'గాడిద గుడ్డు' మాత్రమే సాధించింది"అని ఎద్దేవా చేశారు

## తెలంగాణ అవతరణ దినోత్సవం

ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ-పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు- చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు- పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు- రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు-బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు-ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు- సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు-బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు- చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు-న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ, శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించు కున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు-కుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరపాలని నిర్ణయించాం అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్నబియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశా. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది. పెట్టు-బడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ-, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు- చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు- చేశాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం.రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించ బోతున్నామని అన్నారు. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి దుబాయ్‌లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గన్పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు.

## పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి.

ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.



వెలుతురు

# అభివృద్ధిలో కెసిఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి–బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి–బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

- **హాజరైన ప్రపంచ సుందరి సుచాత**



**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఎట్‌హోమ్‌లో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్‌రాజు దంపతులు హాజరయ్యారు. వీరితోపాటు– తాజాగా మిస్‌వరల్డ్‌గా ఎంపికైన థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మయా క్లైరాడా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్(మార్టినిక్) కూడా గవర్నర్ తేనీటి విందులో పాల్గొన్నారు. రాజ్‌భవన్‌ను సందర్శించి.. గవర్నర్‌ను కలిశారు. మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన సుచాతను గవర్నర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ సుందరీమణులతో గవర్నర్ ముచ్చటించారు.. తెలంగాణ ప్రాంతాలు వికసిత్ భారత్‌ను సూచిస్తాయి. మీరు వెళ్లాక తెలంగాణ గురించి చెప్పడానికి చాలా విషయాలుంటాయని అన్నారు. తెలంగాణ ఆతిథ్యంపై మిస్‌వరల్డ్ సుచాత స్పందిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బాగున్నాయన్నారు. తెలంగాణ ఎప్పటికీ తన మనసులో నిలిచిపోతుందని చెప్పారు.

## 5న కాళేశ్వరంవిచారణకు హాజరు కాలేను

- **11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్**



**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## తెలంగాణ..కోటి రతనాల వీణ

- **శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్2( వెలుతురు):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు– దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 02 :**
తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులపై సోమవారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఏప్రిల్ 14వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. మొదటి దశలో 17వ తేదీ నుంచి నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాం. ఆ తర్వాత మే 5వ తేదీ నుంచి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. తాజాగా జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళు_ంది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో చిక్కుకున్నారని, సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉండేదని, ఏ సమస్యకైనా కోర్టు మెట్లు ఎక్కవలసిందేనని, కానీ ఈనాడు ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వారి వద్దకే వెళ్లి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే వారి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికే ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని అన్నారు. మొదటగా నాలుగు పైలట్ మండలాల్లో 72 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో 13 వేలకు పైగా దరఖాస్తులు రెండో విడతలో 28 మండలలో 421 రెవెన్యూ గ్రామాలల్లో నిర్వహించిన సదస్సుల్లో 42 వేల దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి ఇప్పటి వరకు 60 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగింది. అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, దీనికి త్వరలో పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని, ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలు గ్రామ స్థాయిలో అందించడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లే రెవెన్యూ యంత్రాంగం మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలతో మమేకం కావాలని, వీలైనంతవరకూ వారి సమస్య పరిష్కారం చేసేలా వ్యవహరించాలన్నారు. భూభారతి చట్టంలో భాగంగా గ్రామ పరిపాలన అధికారులను (జి.పి.ఓ.) అతి త్వరలో నియామక పత్రాలను అందజేసి మండలాల్లో నియమించబోతున్నామని ప్రకటించారు, గ్రామ పాలన అధికారుల 10,954 పోస్టుల భర్తీకి జి.ఓ. విడుదల చేయగా 5వేలకు పైగా దరఖాస్తులు అందాయని, ఇందులో మే 25 తేదీన నిర్వహించిన పరీక్షకు 4,588 మంది అభ్యర్థులు హాజరు కాగా తుది మెరిట్ జాబితాలో 3,550 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. అలాగే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతో పాటు సర్వే మ్యాపు జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగా సర్వే సెటిల్ మెంట్ విభాగాన్ని బలోపేతం చేస్తున్నాం. మొదటి దశలో ఆరు వేల మంది సర్వేయర్లను రెండు నెలల్లో నియమించబోతున్నాం. తరతరాలుగా నక్షా లేని 413 గ్రామాలలో పునఃసర్వే నిర్వహించబోతున్నాం. ఇప్పటికే 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా టిజిఆర్ఏసి (TGRAC - తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ కు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి 3 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు.

## తెలంగాణ ఆకాంక్షల మేరకు పాలన

- **ఖమ్మం అవతరణోత్సవాల్లో భట్టి**



**ఖమ్మం,జూన్2( వెలుతురు):**
తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనగుణంగా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నామని చెప్పారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాలచూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ– పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం' అని భట్టివిక్రమార్క వివరించారు.

## విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

- **అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు**



**కరీంనగర్,జూన్2( వెలుతురు):**
విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు–బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

- **అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి**
- **కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం**
- **ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు**

**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె–క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు– తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటు–ంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ



వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

- **పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ**



**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

- **హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్**



**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**
బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె–టైర్లు వేస్తూ – 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ–చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం..

# విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యులు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు…ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో… ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- **దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం**

**విజయవాడ,జూన్2( వెలుతురు):**



ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు-, కార్పొరేట్‌కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజులు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

# గ్రంథాలయల ఆవశ్యకతను గుర్తించాలి

- **పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి**
- **స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి**

**నిజామాబాద్,,జూన్2( వెలుతురు):**



సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్ల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంథాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

# యోగా మన ఘన వారసత్వ సంపద

- **యోగాంధ్రలో రోజుకో కార్యక్రమం**
- **ప్రతి ఒక్కరినీ భాగస్వాములనే చేసే లక్ష్యం**
- **ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్2( వెలుతురు):**




యోగా మన ఘన వారసత్వ సంపద అని.. శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ టైమ్‌టేబుల్‌లో మొదటి అంశంగా చేసుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా రోజూ ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం చేపట్టి చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసిస్తున్నారని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని, ఇది దేశానికే గర్వకారణమన్నారు. రాష్ట్రం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో రోజూభాగస్వామ్యం కావడం ఆనందం కలిగిస్తోందన్నారు.

మన ఆరోగ్య సంరక్షణకు రోజూ ఉదయం సూర్య నమస్కారాలు ఎలాగైతే చేస్తామో యోగాలో అది ఒక భాగమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా గాంధీ హిల్‌పై నిర్వహించామని, ఇదేవిధంగా ఆదివారం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. మనం చేసే ప్రతి పనిద్వారా మంచి ఫలితాలు రావడానికి, ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగా ఉపయోగపడుతుందని అన్నారు. జూన్ 21 నాటికి మన జిల్లాలో కొత్తగా పది లక్షల మందికి యోగాను నేర్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ 45 నిమిషాల కామన్‌యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని.. ఇందుకు ప్రతిరోజు ఒక థీమ్ పెట్టుకొని యోగా అవగాహన, అభ్యసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ప్రతిఒక్కరూ యోగాను ప్రాక్టీస్ చేసి, మరో పదిమందితో ప్రాక్టీస్ చేయించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

- **అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం**

**న్యూఢిల్లీ,,జూన్2( వెలుతురు):**



కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్‌ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 2 :**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన, గీతా పారాయణం లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. కిషన్ జాదవ్ శకుంతల బాయి దంపతుల ,కూబా తండా తాజా మాజీ సర్పంచ్, కూతురు హరిప్రియ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**కూకట్ పల్లి జూన్ 2 వెలుతురు:**

తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన మూడున్నర కోట్ల ప్రజల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కె.సి.ఆర్ నాయకత్వంలో సాధించిన రోజు సూపరిపాలనకి పునాది వేసిన రోజు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్లోని మాధవరం కాలనీలో గల డివిజన్ పార్టీ కార్యాలయం, వెంకటేశ్వర నగర్ బ్లాక్ 33 లో డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తనయుడు మాధవరం కౌశిక్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా బి .ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు స్థానిక నాయకులతో కలసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి ఉద్యమ కారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, మాచర్ల భద్రయ్య, అనిల్, లక్ష్మణ్, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సత్యనారాయణ, మధు, బాబు, వెంకటరెడ్డి, శ్రీనివాస్ సాగర్, రమణారెడ్డి, కొండలరావు, శ్రీనివాస్, రామచందర్, రాజేందర్, శంకర్ గౌడ్, నరసింహారెడ్డి, టీ కృష్ణ, ఎంజాల యాదయ్య, అఖిల్, వాసు, దుండగుల శ్రీనివాస్, పంతులు మల్లయ్య, సోమన్న, సోమేశ్, అరవింద్, రాములు, శైలజ, లక్ష్మీకాంతం, మాధవి రెడ్డి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ బస్తి వాసులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..

**కూకట్ పల్లి జూన్ 2వెలుతురు:**



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 1వ రోడ్ లోని జాతీయ పతాకాన్ని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి ఎగరవేసి తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, టెంపుల్ చైర్మన్ పి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, తాటి కిరణ్, బాల్ రెడ్డి, కనకా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, జాల శంకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నిరంజన్, రాజిరెడ్డి, జి శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జె వెంకటరెడ్డి రహీం, రాజు, కె.అరుణ, లక్ష్మి, మణెమ్మ,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అవతరణ దినోత్సవం..

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూన్ 2 వెలుతురు:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలం, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులందరికి నివాళులు అర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శేఖర్ రెడ్డి, జగదీష్, సంగమేష్, అగ్రవాసు, సత్యనారాయణ, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, అశోక్, వాలి నాగేశ్వరరావు, రఘు, రవీందర్, రాజుగౌడ్, మీసాల జానయ్య, పుల్లయ్య, సంపత్, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, షేక్ బీబీ, పుట్టం దేవి, వల్లి రమణ, జబీన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, నోడల్ అధికారి డా. ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న 2, 3 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, తద్వారా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. రైతు సోదరులు ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ వర్సిటీలో రూపుదిద్దుకున్న నాణ్యమైన విత్తనాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్తున్న వర్సిటీ శాస్త్రవేత్తల ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయ అధికారులు మహేందర్, కృష్ణ, రజిత, ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

సింగరేణి ఏరియా మందమరి జిఎం జి దేవేందర్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మందమర్రి మరియు రామకృష్ణపూర్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జీ.ఎం జి. దేవేందర్ హాజరై మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రామాలయం సెంటర్లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో, సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సింగరేణి ఏరియా మందమరి జిఎం మాట్లాడుతూ ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని ప్రాణాల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కై సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికీ 11 సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచెస్ సెక్రెటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఇడి రాజన్న, సివిల్ ఎస్ ఈ రాము, డివైపిఎం ఎం.డి ఆసిఫ్, రెస్యూ ఇంచార్జ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

## పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిర్యాణి మండలంలో సోమవారం రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను తిర్యాని గ్రామపంచాయతీలో పడిగాల అనూష, చింతపల్లి, గ్రామపంచాయతీ లోని నాయకపుగూడలో గంట రమాదేవి, లబ్ధిదారులకు ఎంపీడీవో మల్లేష్, హౌసింగ్ ఏ.ఇ వసంత, అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ చేసారు ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నాన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, హౌసింగ్ ఏఈ వసంత, సెక్రటరీ రాజేశ్వరి, శ్రీనివాస్, అధికారులు నాయకులు, మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ పెరుమళ్ళ వెంకటేశం గౌడ్ యూత్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మెన దశరథం, బొల్లం శంకర్, పులి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## అమెరికా డాలస్ లోని బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ రోజా దేవి...



**కూకట్ పల్లి జూన్ 2 వెలుతురు:**

అమెరికా డాల్లాస్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంద్ర జ్యోతి, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## అలుగు వర్షిని గారిని వెంటనే సస్పెండ్ చేయాలి

**శంకర్ పల్లి వెలుతురు మే2**



తెలంగాణ సామాజిక సంక్షేమం గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే సస్పెండ్ చేయాలి అని విలేఖరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాట్లాడుతూ ఆమె గురుకులంలో చదివే పిల్లలు ఏమైనా పాశ్ పిల్లల చప్పట్లు కొట్టగానే వాళ్ళ టేబుల్ పైకి భోజనం వస్తుందా? “ వారి పనులు వాళ్ళు చేసుకోవాలి అని వ్యాఖ్యానించారు మరి మీరు ఎందుకు? మీ వ్యవస్థ ఎందుకు? తల్లి లాంటి స్థానంలో ఉండి పిల్లల క్షేమాన్ని చూడాల్సింది పోయి హవ హేళన చేస్తూ మాట్లాడటువంటి మాటలను తీవ్రంగా ఖండిస్తూ పిల్లలకు వారి తల్లిదండ్రులకు వెంటనే క్షమాపణ చెప్పి, ఆ స్థానం నుండి తప్పుకోవాలని ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా తరఫున నాని భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎవరు ఏమి వాళ్ళ ఇంట్లో నుండి జీతాలు ఇవ్వట్లేదని తల్లిదండ్రులు కాయ కష్టాన్ని చేసి పన్నులు కడితే గాని ప్రభుత్వాలు నడవని పరిస్థితి అంటే గురుకులాలు మావి అందులో పనిచేసే మీ అందరికీ జీతాలు మావి అట్లాంటి మమ్మల్ని అవహేళన చేస్తూ మాట్లాడిన వర్షిని గారిని వెంటనే ఆ పదవి నుండి తప్పించాలని లేని పక్షాన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా కూకట్ పల్లి సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు...

- శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి జర్నలిస్టులు..



**కూకట్ పల్లి జూన్ 2 వెలుతురు:**

కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు చెందిన ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి జర్నలిస్టు నాయకులు తొట్ల పరమేష్ గౌడ్, నాగరాజ్ యాదవ్, నామల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్ , ప్రవీణ్ బంటు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో , కాంగ్రెస్ పార్టీ కార్యాలయలలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత,సూరిబాబు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు తో కలిసి పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు .. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



## మంచిర్యాల జిల్లా ప్రజలకు శుభాభివందనములు తెలిపిన ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలరావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు జెండా ఆవిష్కరించి జాతీయ జీతం ఆలపించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

### తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు

తెలంగాణ రైజింగ్-2047 విజన్లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.

తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది.

ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.

### ఆడబిడ్డలకు అండదండలు

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.

ఆర్.టి.సి. బస్సులలో ఉచిత ప్రయాణం ద్వారా జిల్లాలో 2 కోట్ల 59 వేల 412 మంది ఎ మహిళలకు లబ్ది చేకూరింది. 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా ద్వారా మహిళలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాము. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా జిల్లాలో ప్రతి నెల సుమారుగా 1 లక్ష నివాసాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ వినియోగదారులకు ఇప్పటి వరకు 57 కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది. సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా క్యాంటీన్లు, మీ-సేవ కేంద్రాలు, చిన్న పరిశ్రమలు ఇతర వ్యాపార విభాగాల ఏర్పాటుకు బ్యాంక్ లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుచున్నది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్.టి.సి.కి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది. జిల్లాలోని 7 వేల 982 స్వయం సహాయక సంఘాలకు 2024-25 సంవత్సరానికి గాను బ్యాంక్ లింకేజీ ద్వారా 5 వేల 258 సంఘాలకు 465 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయడమైనది.

### రైతులకు రుణవిముక్తి

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20 ఎ వేల 617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. మంచిర్యాల జిల్లాలో రైతు రుణమాఫీ పథకం క్రింద 64 వేల 452 మంది రైతన్నలకు 540 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. జిల్లాలో రైతు భీమా పథకం ద్వారా 224 మంది రైతులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున 11 కోట్ల 20 లక్షల రూపాయలు చెల్లించింది. జిల్లాలో 1 లక్షా 15 వేల 868 మంది రైతులకు 92 కోట్ల రూపాయలు అందించాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది.



గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. జిల్లాలో 2 వేల 284 మంది రైతులకు చెందిన 3 వేల 506 ఎకరాలలో జరిగిన పంట నష్టానికి 3 కోట్ల 51 లక్షల రూపాయలు అందించింది.





సన్నధాన్యానికి క్వింటాల్కు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం.

భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.

### నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతో పాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం. జిల్లాలో 2 లక్షల 20 వేల 55 మంది కార్డుదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుచున్నది.

### ఎస్.సి. వర్గీకరణతో సామాజిక న్యాయం

సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది.

దేశంలో ఎస్.సి. వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగణన నిర్వహించి బి.సి. లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### యువతకు ఉపాధి, ఉద్యోగాలు

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం.

రాజీవ్ అభయ హస్తం పథకం క్రింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. జిల్లాలోని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించి గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ అందించడంతో ఎంతో మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలియజేస్తున్నాను.

తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం. జిల్లాలోని 510 ప్రభుత్వ పాఠశాలల్లో పనులు పూర్తి చేయబడి మిగిలిన పాఠశాలలలో పనులు పురోగతిలో ఉన్నవి. జిల్లాలోని 668 పాఠశాలలకు స్కూల్ ఫెసిలిటీ గ్రాంట్ క్రింద 1 కోటి 64 లక్షల రూపాయలు 5 నెలలకు ఇవ్వడం జరిగినది. సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తూ సకాలంలో పౌష్టికాహారం అందించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము.

25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేశాము. పాఠశాలల అభివృద్ధికి విద్యా కమీషన్ ఏర్పాటు చేశాం.

నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నవభారత సాక్షరతా కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు, ఉల్లాస్ డిజిటల్ యాప్ ద్వారా చర్యలు తీసుకుంటున్నాము.

### ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాము. జిల్లాకు 11 వేల 258 ఇండ్లు కేటాయించగా 7 వేల 158 ఇండ్లు మంజూరు అయ్యాయి. గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10వేల గృహాలు కేటాయించాము.

గిరిజనుల భూములకు సాగు నీరు, విద్యుత్ సదుపాయానికి "ఇందిర సౌర గిరి జల వికాసం" కార్యక్రమం ప్రారంభించాము.

### హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం, జి.హెచ్.ఎం.సి. లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం. ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణగా, ఔటర్ రింగ్ రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, రీజినల్ రింగ్ రోడ్డు అవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.

### విశ్వ వేదికపై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. ఎ.ఐ. గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం.

భూభారతి రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టి రైతులకు అనుకూలంగా అప్పీలు వ్యవస్థను పొందుపరిచింది. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంచిర్యాల జిల్లాలో భీమారం మండలాన్ని ఎంపిక చేసి ప్రత్యేక రెవెన్యూ సదస్సుల ద్వారా 2 వేల 148 దరఖాస్తులు స్వీకరించగా ఇందులో 1 వేయి 10 సాదాబైనమాకు సంబంధించి దరఖాస్తులు రాగా ఇట్టి విషయం కోర్టులో కొనసాగుతున్నందున తుది తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుంది. మిగతా 1 వేయి 138 దరఖాస్తులలో 802 దరఖాస్తులను పరిష్కరించడం జరిగినది.

ఆర్యోగశ్రీ ప్రజల ఆరోగ్య సేవలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. జిల్లాలో 7 వేల 820 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. ఇందుకు గాను ప్రభుత్వం సుమారు 12 కోట్ల 14 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేద ప్రజల వైద్యానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది.

మున్సిపాలిటీలు జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్తో పాటు 6 మున్సిపాలిటీలలో కోట్ల రూపాయల నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుచున్నవి. అంతర్గత రోడ్లు, వీధి దీపాల ఏర్పాట్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్స్, పబ్లిక్ టాయిలెట్స్ ఇతరత్రా మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజా ఉపయోగకర సౌకర్యాలతో అత్యుత్తమ సేవలు అందిస్తున్నాము. మంచిర్యాల పట్టణంలో ప్రజలకు అందుబాటులో 10 కోట్ల 22 లక్షల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోనే అత్యుత్తమంగా మహాప్రస్థానం ను నిర్మించడం జరిగినది. అమృత్ 2.0 పథకం క్రింద అన్ని మున్సిపాలిటీలకు 275 కోట్ల రూపాయలు మంజూరు చేయబడి పనులు పురోగతిలో ఉన్నవి.

969 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, 0-3 సంఎఎల పిల్లల సంక్షేమానికి కృషి చేయడం జరుగుచున్నది. లబ్దిదారులకు అనుబంధ పోషక ఆహారం, పౌష్టిక ఆహారాన్ని ప్రతి రోజు అందించడం జరుగుచున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ట్రాన్స్జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేక క్లినిక్ ప్రారంభించాము.

జిల్లాలో 306 గ్రామపంచాయతీలలో పరిశుభ్రత, ఆహ్లాదకరమైన పరిసరాలు, చక్కటి రోడ్లు, సక్రమమైన మురుగునీటి పారుదల వ్యవస్థ, వీధి దీపాల వెలుగులతో గ్రామ కనీస అవసరాలు తీర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాము. వేసవికాలం దృష్ట్యా అన్ని గ్రామపంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీటిని అందుబాటులో ఉంచడం జరిగినది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో "కుల గణన సర్వే" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టి దేశం దృష్టిని ఆకర్షించడం జరిగినది. భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రుసుములో నిర్ణీత గడువులో రాయితీ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.

17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఉప కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల, ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాము. 600 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వంచే మొదటి, రెండు విడతలలో 300 కోట్ల రూపాయలు మంజూరు కాగా నవంబర్ 21, 2024 రోజున భూమి పూజ చేయబడి పనులు పురోగతిలో ఉన్నవి. నర్సింగ్ కళాశాల ద్వారా వైద్య విద్య కోసం 40 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయబడి పనులు జరుగుచున్నవి. జిల్లాలో 3 కోట్ల రూపాయల వ్యయంతో మందుల నిలువ గిడ్డంగి నిర్మాణానికి నిధులు మంజూరు చేయబడి పనులు జరుగుచున్నవి. హాజీపూర్ మండలం గుడిపేట నందు 216 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన పరిజ్ఞానంతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుచున్నది.

సింగరేణి నీటిబిందు జలసింధు పథకం క్రింద 62 కొత్త చెరువుల ఏర్పాటుతో పాటు 100 పాత చెరువులలో పూడికతీసి పునఃరుద్దరించడం జరిగినది. సి. ఎస్.ఆర్., నిధుల క్రిందబొగ్గు గనుల పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా వీధి దీపాలు, అంతర్గత రహదారులు, విద్యుత్, త్రాగునీరు, సామాజిక మూత్రశాలలు, పాఠశాలల తరగతి గదులు, పండ్లు, పూల మొక్కలు పంపిణీతో పాటు సింగరేణి ఉద్యోగస్తులకు ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ అందించి ఇంటింటికి మొక్కల పంపిణీ చేసి సంరక్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నాము.

జిల్లాలో సింగరేణి కంపెనీలు, రోడ్డు, రైలు, రవాణా వ్యవస్థ, జిల్లాలో గల నీటిపారుదల, ఖనిజ వనరులు జిల్లా అభివృద్ధిలో ప్రత్యేక భూమిక పోషిస్తున్నాయి. జిల్లాలో గల గూడెం శ్రీ సత్యనారాయణస్వామి, వేలాల శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాలు, ఎల్లంపల్లి జలాశయం, కవ్వాల్ అభయారణ్యం, గాంధారి ఖిల్లా, గాంధారి వనం ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం జరుగుచున్నది.

జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడం కోసం జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నదన్నారు.

జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా సేవలు అందిస్తున్న పోలీసు శాఖ వారికి, జిల్లా సంబంధిత వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న సమాచార శాఖ సిబ్బందికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, జిల్లా అభివృద్ధిలో తమ వంతు భాగం పంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలని, అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నా ఇందిరమ్మ ప్రభుత్వం

● మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని మంచిర్యాలకు చెందిన 509 మంది లబ్దిదారులకు, నస్పూర్ కు చెందిన 529 మంది లబ్ధిదారులకు మరియు హాజీపూర్ కు చెందిన 162 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మాటను నిలబెట్టుకొని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో ఈ రోజు మొత్తం1,193 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లును ఇచ్చామని చెప్పారు.. మంచిర్యాల నియోజకవర్గానికి ఇప్పటి వరకు మొత్తం 3,098 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రెడ్డి , ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ కార్యక్రమంలో సంబంధింత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**

2025 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హులైన మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) విద్యార్థుల నుండి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్) 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు, పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి పి.హెచ్.డి. చేయాలనుకునే అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు స్ప్రింగ్ సీజన్ 2025 (జనవరి 1, 2025 నుండి జూన్ 30, 2025 వరకు) లో ఎంపిక చేయబడిన విదేశీ విశ్వవిద్యాలయాలను అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు తమ ధ్రువపత్రాలలో ఆన్ లైన్ లో www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రతులను జూలై 5వ తేదీలోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్- 5 లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కొరియా దేశాలలో అడ్మిషన్లు పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02**



రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నెన్నల్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిదనాణ్యమైన విత్తనాలు రైతన్నలకు అందించి వారికి నేస్తంగా నిలబడడమే ప్రభుత్వ లక్ష్యమని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ శాఖ డి ఏ ఓ కల్పన , ఏ డి ఏ సురేఖ, ఎంపీడీవో దేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గట్టు మల్లేష్ , సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు,మాజీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



# గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సుల నిర్వహణ



**శంకర్ పల్లి వెలుతురు మే 2**

రేపటి నుండి ఈ నెల 23 వరకు గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని శంకర్ పల్లి డిప్యూటీ తహసీల్దార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మరియు భూవివాదాలు లేకుండా చూసేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం “భూభారతి” పేరిట చట్టాన్ని ఏప్రిల్ 14న అమల్లోకి తీసుకు వచ్చింది. ఇప్పటికే పైలట్ పద్ధతిన కొన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈ నూతన చట్టం అమలు తీరును పరిశీలించడం జరిగింది. కాగా ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా చట్టాన్ని అమలు పరిచే క్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ మూడో తేదీ నుండి ఇరవయ్యో తేదీ వరకు రెవెన్యూ గ్రామాల వారీగా రెవిన్యూ సదస్సులు నిర్వహించబడును. ఇట్టి సదస్సులలో “భూభారతి” చట్టంపై రైతులకు, పట్టాదారులకు అవగాహన కల్పిస్తారు. మండలానికి చెందిన రెవిన్యూ సిబ్బంది సంబంధిత తహసీల్దార్ మరియు నాయబ్ తహసీల్దార్ నేతృత్వంలో ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక గిర్దావర్, ఒక జూనియర్ అసిస్టెంట్, ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లతో కూడిన రెండు బృందాలుగా ఏర్పడి, అనగా మొదటి బృందం తహసీల్దార్ ఆధ్వర్యంలో, రెండో బృందం నాయబ్ తహసీల్దార్ ఆధ్వర్యంలో, రెవెన్యూ రికార్డులు అనగా పహాణీలు, విలేజ్ మ్యాప్స్, 1ఏ, 1బి, ఆర్ ఓ ఆర్ భూ భారతి రికార్డు, తమకు అవసరమైన కంప్యూటర్లు/లాప్ టాప్ లతో రోజుకొక రెవెన్యూ గ్రామం చొప్పున సందర్శించి రెవెన్యూ సదస్సులో భాగంగా ఉదయం 9:00గం.ల నుండి సాయంత్రం 4:00గం.ల వరకు గ్రామాల్లోనే ఉండి రైతులు, పట్టాదారుల భూసమస్యలను విని, వాటి పరిష్కారానికై దరఖాస్తులు స్వీకరించి వాటిని భూభారతి ఆన్లైన్ పోర్టల్ యందు “సిటిజెన్ లాగిన్”లో నమోదు చేసి, పరిష్కరించబడును. ఏవైనా భూసమస్యలు కలిగిన రైతులు రెవెన్యూ సిబ్బంది వద్ద అందుబాటులో గల “దరఖాస్తు” పత్రాన్ని నింపి, సంబంధిత పత్రాలను జతపరిచి అందజేయాలి. దరఖాస్తు ఫారాలను సదస్సుకు ముందురోజే అందజేస్తారు. అదేవిధంగా ముందు రోజు గ్రామంలో సదస్సు గురించి డప్పు చాటింపు వేస్తారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు ఖాతాల అనుసంధానం, జిపిఏ అప్రూవల్, జెండర్ (లింగం)/ క్యాస్ట్ (కులం) సవరణ, మ్యుటేషన్/ సక్సెషన్ ఎంక్వయిరీ, ఆధార్ సీడింగ్. ఆర్డీవో స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు కోర్ట్ కేస్ ఇంటిమేషన్, డిజిటల్ సిగ్నేచర్ పెండింగ్, నాలా విత‌వుట్ పిపిబి, ఆర్గనైజేషన్ పిపిబి, కోర్ట్ కేస్ పిపిబి, ఎన్ఆర్ఐ పిపిబి, విరాసత్, పాస్ బుక్ డేటా కరెక్షన్ (మిస్సింగ్ సర్వే నెంబర్‌బీ రూ.5 లక్షల లోపు విలువ గలవి) పైన పేర్కొన్న విధంగా తహసీల్దార్ మరియు ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన 13 రకాల సమస్యలను అక్కడే పరిష్కరించి సాయంత్రం 4:00గం.ల లోగా రైతులకు లేదా పట్టాదారులకు ఆన్లైన్ ద్వారా ప్రొసీడింగ్స్ ఇవ్వబడును. అలాగే మ్యుటేషన్స్ మరియు సక్సెషన్స్ అక్కడే విచారించబడును మరియు నోటీసు పీరియడ్ ముగిసిన అనంతరం ఆన్లైన్ లో అప్రూవల్ చేయబడును. సర్వే సంబంధిత విషయాలు కూడా అక్కడిక్కడే ఎంక్వయిరీ చేస్తారు. కలెక్టరు వద్ద పరిష్కరించవలసిన ఆర్ ఎస్ఆర్ వేరియేషన్, పీవోబీ ఇంక్లూషన్/ఎక్సక్లూషన్, పాస్ బుక్ డేటా కర్రెక్షన్ (మిస్సింగ్ సర్వే నెంబర్/ ఎక్సటెంట్ కరెక్షన్/ పేరు సవరణ) తదితర భూసంబంధిత సమస్యలను తగిన విధంగా వెంటనే ప్రాసెస్ చేసి కలెక్టరు కార్యాలయానికి పంపడం జరుగుతుంది. రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించే తేదీలను కింద పేర్కొనడం జరిగింది. ఈ నేపథ్యంలో, రైతులు మరియు భూయజమానులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి భూసమస్యలను పరిష్కరించుకోగలరని కోరడమైనది. భూసమస్యలు లేని గ్రామాలను ఆవిష్కరించాలనేదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం.

## ఘనంగా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 02**

మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ14 సంవత్సరాల కెసిఆర్ ఉద్యమాన్ని సకల జనుల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఎందరో త్యాగదనుల కృషి అని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ఎండి ఎజాస, వివిధ గ్రామాల అధ్యక్షులు పైల్ల ప్రతాపరెడ్డి, గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి, బుర్ర శ్రీశైలం, నాయకులు మోటి రవీందర్, పులిపలుపుల వీరస్వామి, బొడ్డుపల్లి రాజు, ఎడ్ల రామచంద్రారెడ్డి, అంతటి మల్లేశం, నల్ల సైదులు, మేడి కృష్ణ, రేముడాల వెంకన్న, కల్లూరి నరేష్, ఎండి అంజద్, వంగాల సాయికుమార్, గట్టు శేఖర్, పండుగ వెంకన్న, నోముల లింగస్వామి, మేకల రాములు, నోముల పెద్ద శంకర్, మల్లెబోయిన కృష్ణ, మల్లయ్య, అంజయ్య, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెన్నకేశ్వర స్వామి వార్షికోత్సవానికి శాశ్వత విరాళం అందజేసిన బూరుగు ఫ్యామిలీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 02**

మండల కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవానికి శాశ్వత నిధిలో భాగంగా రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బూరుగు దశరథ, బూరుగు వెంకటేశం, కుటుంబ సభ్యులు సోమవారం చెన్నకేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులకు 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చెన్నకేశ్వర స్వామి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణ్ ఉత్సవానికి ఈ శాశ్వత విరాళం,ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు. కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులకు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి దేవాలయంలో నిర్వహించే అన్నదాన, ఇతర కార్యక్రమాలకు,ఉపయోగపడే విధంగా శాశ్వత నిధులను ఏర్పాటు చేశామని, చెన్నకేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలకు ఉపయోగపడే విధంగా శాశ్వీత నిధిని ఏర్పాటు చేయతలి పెట్టామని అందులో భాగంగా బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి విరాళంగా అందజేయడం,అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి రాధా కిషన్, గంజి నరేష్, సోమనరసింహ చారి (సుచిత్ర) గోపాల్, మునీశ్వర్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ వెలుతురు జూన్ 02:**

కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్ , కొట్టే మురళీకృష్ణ , కోడూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని , వారందరినీ ఓదార్చారు.



రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారితో మునుగోడు నియోజకవర్గం సమస్యలపై, విద్య సమస్యలపై మరియు గురుకుల పాఠశాలల గురించి చర్చిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్

**మునుగోడు వెలుతురు జూన్ 02:**

## సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో తెలంగాణ తల్లికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ



**హైదరాబాద్ వెలుతురు జూన్ 02:**

సుర్వి యదయ్య గౌడ్ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పని చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు మంజూరు కొరకై అనేక మార్లు శాంతియుత గాంధేయ మార్గంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించినను నేటి వరకు సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయక రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రభుత్వానికి నిరసనగా తెలంగాణ ఆవిర్భవించిన సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి మరియు అమర జ్యోతి వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు పెండింగ్ బిల్లులు రాక అయోమయానికి గురవుతూ అనేకమంది సర్పంచుల కుటుంబాలు అప్పుల వారి వేధింపులతో చిన్నాభిన్నం అవుతున్నాయి పెండింగ్ బిల్లులు మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో రాంపాక నాగయ్య సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య రవీందర్ జేఏసీ రాష్ట్ర కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర గురుకుల సెక్రెటరీ ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిని దిష్టిబొమ్మ ను దగ్ధం చేసిన అంబేద్కర్ సంఘం నాయకులు.




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్, అచ్చంపేట:**

తెలంగాణ రాష్ట్ర గురుకులాల సెక్రటరీ ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిని గురుకుల పాఠశాలలలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులను మరుగుదొడ్లు కడుక్కోమని చెప్పి బహిరంగంగా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ కి ఆమె ఆదేశాలు ఇవ్వడం అగ్రవర్ణ భావజాల బ్రాహ్మణ ఆధిపత్య అహంకార వైఖరికి నిదర్శనమని అలుగు వర్షిని ఐఏఎస్ చదివేటప్పుడు మరుగుదొడ్లు కడిగే ఐఏఎస్ అయ్యిందా అని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఆమెను తొలగించి శాఖపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని ఇలాగ మాట్లాడటం పేద విద్యార్థుల పట్ల ఆమెకు అంకితభావం లేదని అర్థమయింది. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమెను విధుల నుండి తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ ప్రజా ప్రభుత్వంలో పని చేస్తున్న ఎస్సీ దళిత ఎమ్మెల్యేలు ఎంపీలు ఆమె వైఖరిని ఖండించి జాతి బిడ్డల భవిష్యత్తు కోసం ఆమెను విధుల నుంచి తొలగించే బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అచ్చంపేట అంబేద్కర్ విగ్రహం ముందు ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత సంఘాల నాయకులు బిసముల్ల ఆనంద్ కొంకి విజయ్ మందారి పర్వతాలు మీసాల ప్రభాకర్ మందారి ప్రభాకర్ పాతుకుల తిరుమలేష్ చిక్కుడు ఎల్ల స్వామి రాములు కన్నం సుధాకర్ పాండు మైబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో
# తెలంగాణ ప్రజల కలలు సాకారం

- **అమరవీరుల ప్రాణ త్యాగం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.**
- **అమరవీరుల ఆశయసాధనకోసం పునరంకితమవుదాం**
- **తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ అచ్చంపేట:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అచ్చంపేట పట్టణంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ తాసిల్దార్ , ఎంపీడీవో ,ఆర్డీవో మున్సిపాలిటీ, వ్యవసాయ మార్కెట్, పాలశీత లీకరణ కేంద్రం విజయ డైరీ కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో జండా



ఆవిష్కరణ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రగతి పథం వైపు తెలంగాణ పరుగులు పెడుతుందని దేశానికే ఆదర్శంగా ప్రభుత్వ పథకాలు నిలుస్తాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో దూసుకెళ్తోన్న తెలంగాణ సమగ్ర కుల గణనతో దేశానికి ఆదర్శం 42% రిజర్వేషన్ల విజయం, సామాజిక న్యాయంలో మైలురాయి రూ.6,000 కోట్లతో 5 లక్షల యువతకు స్వయం ఉపాధి కలుగుతుందని. సీఎం సహాయ నిధి నుండి 2.87 లక్షల మందికి ఆపన్న హస్తం కలిగిందని ఏడాదిన్నరలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సునామీ సృష్టించిందని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రేవంత్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనంగా మారిన ప్రభుత్వ పథకాలు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ విభాగాల చైర్మన్లు మహిళలు ప్రజలు అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో ఉద్యమకారులకు అరుదైన గౌరవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 02**

వెల్లంకి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఘనంగా సన్మానించింది. ఉపాధ్యాయుడు మోటే సత్తయ్య సభను ఉద్దేశించి ఉద్యమాలు జరిగాయ ని ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ఉద్యమకారులను గుర్తించవలసిన అవసరం ఉందని,చెప్పారు.అదేవిధంగా గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్ అశోక్. బతుకమ్మ తల్లి కళాబృందం అధ్యక్షుడు తాటిపాముల లింగస్వామి నీ ఆహ్వానించి ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు. మాజీ సర్పంచ్ పున్న నరసింహ. మాజీ ఎంపీటీసీలు తాటిపాముల శేఖర్ గౌడ్. బర్ల బాబురావు. కేఎల్బి ఫౌండేషన్ అధ్యక్షులు కొంగరి గోవర్ధన్. జిల్లా నాయకులు పున్న రమేష్. వలందాస్ కృష్ణమూర్తి. చిక్క బాబురావు. ఈ పూరి సత్యనారాయణ, వనం నరసింహ, రావిటి రమేష్, ఉపాధ్యాయులు. కొంగరి జానయ్య, మదూరి మురళీధర్ రావు, మిరియాల సత్తయ్య, కూరెళ్ల భాస్కరాచారి, రాపోలు విగ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి అశోక్ కుటుంబాన్ని ఆదుకుంటాం: బూర నర్సయ్య గౌడ్



**చింతపట్ల వెలుతురు జూన్ 02:**

ఇందిరమ్మ ఇల్లు రాలేదని తిరిగి తిరిగి చివరికి వేరే వారికీ వచ్చి తనకు రాలేదని అక్కసుతో ఆత్మ హత్య చేసుకొని మరణించిన చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం తో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, తరువాత ఇదే గ్రామం లో ప్రమాదం లో గాయపడిన సిద్దగోని అంజయ్య ను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది నందివన పర్తి గ్రామం లో రాఘవేంద్ర స్వామి తండ్రి గారి చనిపోతే వాళ్ళ కుటుంబాన్ని కూడ పరామర్శించారు అంతకుముందు చింతపట్ల గ్రామం లో బొడ్రాయి పండుగ ద్వితీయ వార్షికోత్సవములో పాల్గొని పూజలు చేశారు ఇట్టి కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ రాష్ట్ర నాయకులు కొండా మధుకర్ రెడ్డి, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్,కుమ్మరిగూడెం పురుషోత్తం,రాయకంటి విజయ్ కుమార్ తో పాటు చింతపట్ల గ్రామ కార్యకర్తలు, నందివనపర్తి గ్రామ కార్యకర్తలు మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మన్ననూరు ఎం పి ఎల్ క్రికెట్ టీంకు మొదటి బహుమతిగా ఇరవై వేలు అందజేత.

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**



అమ్రాబాద్ మండలం మున్నూరు గ్రామంలోని చింతలచెరువు పక్కన ఉన్న క్రీడా మైదానంలో గత పది రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇట్టి టోర్నమెంట్లో గెలిచిన వారికి ఇరవై వేల రూపాయల మొదటి బహుమతిని ఇస్లావత్ మంజులరాజునాయక్ ప్రకటించారు. ఈరోజు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఎంపిక అయిన ఎం పి ఎల్ మున్ననూర్ టీం వారికి ఇరవై వేలు రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో రాజు నాయక్ మండల మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎంఏ రహీం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పిట్టలసురేష్ యశ్వంత్ టీం సభ్యులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంబు వెంకటరమణ జూలూరి సత్యనారాయణ మాజీ ఎంపిటిసి శివాజీ రెహమాన్ రషీద్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం వెలుతురు జూన్ 02:**
సోమవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాచకొండ దండుమైలారం మా స్వగ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్



రమణమోని జంగయ్య ముదిరాజ్, రమణమోని మల్లేశ్వరి (మాజీ సర్పంచ్) గార్ల ఆహ్వాన మేరకు శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణమువారి కళ్యాణ మరియు శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణము మహోత్సవ మరియు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్. నిట్టు శ్రీశైలం, రాచకొండ ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్. బిట్ల వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు ఈదులకంటి బాలరాజ్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తుంకోజి సాయికుమార్ చారి, దండుమైలారం బూత్ అధ్యక్షులు చింతల కృష్ణ ముదిరాజ్, ఉదారి శివకుమార్ ముదిరాజ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వస్పరి జంగయ్య (చిరంజీవి), బిజెపి నాయకులు హనుమంతరావు, తాళ్ల గూడెం గాలయ్య, దామ ఎల్లయ్య యాదవ్, రాసాల శివ యాదవ్, తాళ్ల గూడెం రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సాధించాం సామాజిక తెలంగాణ కోసం పోరాడాలి

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 02:**
సామాజిక తెలంగాణ రాష్ట్రం కోసం బడుగు బలహీన వర్గాలు కలిసి పోరాడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సాధించాం కానీ సామాజిక తెలంగాణ రాష్ట్రం ఇంకా సాధించలేదని సామాజిక తెలంగాణ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు కేసులు ఆత్మహత్యలు బలిదానాలు త్యాగాలు చేసింది బీసీ,ఎస్సీ, ఎస్టీలనీ వచ్చిన రాజ్యాన్ని అనుభవిస్తుంది అగ్రకులాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హంస అధ్యక్షుడు నామ సైదులు, తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్, తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**బొంతపల్లి వెలుతురు జూన్ 02:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మ, చిత్తారమ్మ మరియు నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామానికి శాంతి, సమృద్ధి కలుగుతుందని, ఇలాంటి మహోత్సవాలు గ్రామీణ ప్రజల భక్తి, భౌతిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ పెరుగుతుందన్నారు.

## రైతులకు కందుల సీడ్స్ ప్యాకెట్లను అందజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 02:**
ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే పంపిణీ చేయబడుతున్న కందుల సీడ్స్ కార్యక్రమాన్ని సోమవారం రోజున ఎమ్మెల్యే



పాయల్ శంకర్ క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు కందుల సీడ్స్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవ వేడుకలు

**మునుగోడు వెలుతురు జూన్ 02:**
మునుగోడు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వేడుక ను గౌరవ మునుగోడు సబ్ డివిజన్ ADE అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఏగురవేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు ఏఇ సురేష్ కుమార్ మరియు స్టాఫ్ లింగస్వామి, అశోక్, వెంకన్న, శంకరయ్య, అనిల్, మురళి మోహన్, లక్ష్మన్, పరమేష్ పాల్గొన్నారు.....



## తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా టీఎన్‌జీఓ భవనంలో జాతీయ పతాకావిష్కరణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు జూన్ 02:**
సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ – మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్, కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ సమీపంలోని టీఎన్‌జీఓ భవనంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీ బి. రవి ప్రకాష్ గారు, మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం అనేది త్యాగాలపై నిర్మితమైనది. ప్రజల ఆశయాలు, ఆకాంక్షల ఫలితమే ఈ రాష్ట్రం. ఈ అవతరణ దినోత్సవం మన అందరినీ గతాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్తుపై మన నిబద్ధతను మరింతగా గాఢతరం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులుగా మనం పారదర్శకత, సమర్థతతో ప్రజాసేవలో నిరంతరం శ్రద్ధ చూపుతూ, సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని" పిలుపునిచ్చారు.





అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్‌జీఓ యూనియన్ ఎల్లప్పుడూ తపనతో పనిచేస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భోగి భరత్ కుమార్ జిల్లా కోశాధికారి శేషసాయి గిరికాంత్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు మరియు కార్యదర్శులు నజీమా – సత్యజ్యోతి, మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి అరుణ,వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ క్లస్టర్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఆరంభం



**హైదరాబాద్, వెలుతురు జూన్ 02:**
ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ తిరుమలగిరి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున డాక్టర్ సాయిబాబు (SPHO) గారి ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించబడింది. జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమం (NTEP)లో భాగమైన ఈ కార్యక్రమము 100 రోజుల పాటు కంటోన్మెంట్ ఏరియాలోని వివిధ బస్తీల యందు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిబి వ్యాధి పట్ల అవగాహన మరియు చికిత్సకు సంబంధించిన అన్ని వివరాలు తెలియజేయబడుతాయి. ప్రముఖ ఆరోగ్య అధికారులు, సమాజ సేవకులు మరియు స్థానిక నాయకులు హాజరైన ఈ ప్రారంభ కార్యక్రమం, హైదరాబాద్‌లో టీబీ నిర్మూలన ప్రయత్నాలను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లడానికి, ముందస్తు గుర్తింపు, ఉచిత చికిత్స మరియు సమాజ సమీకరణ ద్వారా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. హైదరాబాద్ నవీన రోగ నిర్ధారణ, సమాజ మద్దతు మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా టీబీని నిర్మూలన చేయడానికి కట్టుబడి ఉంది. లక్షణాలను ముందస్తుగా గుర్తించడం సకాలంలో చికిత్స మరియు ప్రాణాలను కాపాడడానికి కీలకం.

ట్యూబర్క్యులోసిస్ (టీబీ) యొక్క సాధారణ లక్షణాలు:
పౌరులు తమకు లేదా వారి ప్రియమైనవారికి ఈ క్రింది లక్షణాలు కనిపిస్తే వైద్య సలహా తీసుకోవాలని కోరబడ్డారు:

రెండు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగే నిరంతర దగ్గు
రక్తం లేదా శ్లేష్మంతో దగ్గు
శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గినప్పుడు ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం
వివరించలేని బరువు తగ్గడం
అలసట లేదా బలహీనత
సాయంత్రాల్లో జ్వరం
రాత్రిపూట చెమటలు
ఆకలి లేకపోవడం
శ్వాస ఆడకపోవడం
గొంతు వద్ద ఉన్న శోషరస గ్రంథుల వాపు ప్రధాన పాల్గొనేవారు,

కార్యక్రమంలో ఈ క్రింది వారు హాజరయ్యారు డాక్టర్ సాయిబాబ (SPHO), డాక్టర్ అవంతి(మెడికల్ ఆఫీసర్), డాక్టర్ సరిత టీబీ మెడికల్ ఆఫీసర్) మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.మరిన్ని వివరాల కోసం, లక్షణాలను నివేదించడానికి లేదా సహకరించడానికి, టీబీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి: 1800-11-6666 లేదా tbcindia.gov.inని సందర్శించండి.

## మా గ్రామంలో మొబైల్ ఫోన్ సిగ్నల్స్ వేయండి....




**వెలుతురు, చారకొండ 02జూన్ :**
చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలో మొబైల్ ఫోన్ సిగ్నల్స్ దరాకపోవడంతో గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామవాసులు ఎత్తైన ప్రదేశానికి వెళ్లి సిగ్నల్స్ వస్తే ఫోన్లు చేసుకో వడం తప్ప మరో మార్గంలేక పోయింది. సోమవారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి లోనీ నెట్ వర్క్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కొన్ని సంవ త్సరాల పాటు సెల్ టవర్ల నుండి సిగ్నల్ సరిగ్గా రావడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కోసం అధి కారులు ఆన్లైన్ ఎంట్రీ చేయాలంటే సిగ్నల్ నెట్వర్క్ తలనొప్పిగా మా రిందని వారు వాపోయారు. కొన్ని పరిస్థితుల్లో నెట్వర్క్ వచ్చినప్పుడు వస్తామని అధికారులు అనేక సంద ర్భాల్లో చెప్పినట్లు వారు చెప్పారు. చాలాకాలంగా ఇక్కడ ఫోన్, నెట్ సిగ్నల్స్ పనిచే యకపోయినా పట్టిం చుకునే వారు లేరని, ఇప్పటికైనా మా గ్రామానికి నెట్వర్క్ ఇబ్బం దులు లేకుండా చూడాలని నెట్వర్క్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చిన్న వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు జక్కుల తిరుపతయ్య యాదవ్, జైపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జెపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఎండి సిరా జ్, పవన్ నాయక్, అశోక్ నాయక్, వెంకటయ్య, యం. అశోక్, జర్న లిస్టు పరశురాం, ప్రశాంత్ తదితరు లు పాల్గొన్నారు.

## జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**యాచారం వెలుతురు జూన్ 02:**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ గురించి ప్రాణాలు అర్పించిన వారిని గుర్తు చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కొప్పు బాష గారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు కోల్పోతున్నామని ఉద్దేశ్యం తో చాలా మంది పోరాట ఫలితంగా ఏర్పడ్డా తెలంగాణ రాష్ట్రము 10 సంవత్సరాలు తెరాస పాలనలో 16 నెలలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తిగా నాశనం అయిందని, తెలంగాణ లో రాబోయేది బిజెపి ప్రభుత్వమని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సత్తా నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపియేనని అన్నారు, ఇట్టి కార్యక్రమం లో బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రెడ్డి,ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త,రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,యువ మోర్చా, బీసీ మోర్చా అధ్యక్షులు బూతరాజు నాగరాజు, పల్లపు నరేష్ నాయకులు కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్,కుంచారం సందీప్, జపాలా శ్రీనివాస్, రెడ్డి,వంగూరీ సాయి, నితిన్,జపాలా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**మునుగోడు, జూన్ 2 (వెలుతురు):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రంలో జాతీయ జెండా,గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు మందుల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన ఉద్యమ స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను వారు స్మరించుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలగోని సైదులు గౌడ్,మారగోని అంజయ్య గౌడ్, మాదనబోయిన పరమేష్,మేకల శ్రీనివాస్ రెడ్డి,ఎడవల్లి సురేష్,కందుల లింగస్వామి,ఐతగోని విజయ్,దోటి కరుణాకర్, జంగిలి సాంబయ్య, వరంగంటి శంకర్,బోయపర్తి సురేందర్, సైదులు,జీడిమడ్ల జలంధర్,బండారు శ్రీనివాస్,పందుల సురేష్, ఐతరాజు పర్వతం,దుబ్బ రాజశేఖర్,పందుల రాజేష్,సురిగి రవి, కట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టాలీవుడ్ ఐకాన్ అవార్డ్స్ ప్రదానోత్సవం....




**వెలుతురు, హైదరాబాద్ 02జూన్ :**
టాలీవుడు అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ప్రముఖ నటుడు నంద మూరి తారకరా మారావు 103వ జయంతి సందర్భంగా 60 మంది సినిమా ప్రముఖులకు ఐకాన్ అవార్డ్స్ ప్రధానోత్సవం త్యాగారా యగా నసభలో ఘనంగా నిర్వహిం చారు. నిర్వాహకులు లయ న్ డాక్టర్ రంజిత్ నిర్వహణలో జరి గిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్, జడ్జి బూర్గుల మధుసూదన్, నటులు పృథ్వీరాజ్, ఘర్షణ శ్రీనివాస్ లు చేతుల మీదుగా ప్రముఖ సినీ రచయిత డాక్టర్ వేమూరి అనంత రామకృష్ణ శర్మ, ప్రముఖ సినీ గాయని వేమూరి మంజుల పలువురిని సత్కరించి, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ప్రణయ్ కు మార్, గంటాడి కృష్ణ, పొన్నూరు ఆశ, బిక్కు నాథ్ నాయక్, చందు ఆంజ నేయు లు,రామిశెట్టి దొరస్వామి, డాక్టర్ వీరభోగ వసంత రాయలు, దాసరిపద్మరేఖ,శ్రీలు, కట్కమ్ భాస్కర్ గుప్తా, గుర్రపు విజయకు మార్,మాదల నాగూర్, అనుపమ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించిన హైదరాబాద్ డిఎంహెచ్ఓ,

**హైదరాబాద్ వెలుతురు జూన్ 02:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి పతాక ఆవిష్కరణ చేశారు, ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించిన హైదరాబాద్ డిఎంహెచ్ఓ ఈ కార్యక్రమంలో డాక్టర్ తుకరం రాథోడ్, డిఎంహెచ్ఓ ఖైరతాబాద్, డాక్టర్ జయమాలిని addl డిఎంహెచ్ఓ, డాక్టర్ శ్రీధర్ DIO, డాక్టర్ సాయిబాబా AO, డాక్టర్ హర్ష యాదవ్ DSO, J.రాములు డెమో, అంజయ్య, నర్సిమ్మ Dy DEMO, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## జేపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**వెలుతురు,చారకొండ 02జూన్:**
మండలంలోని జేపల్లిలో సోమవా రం తెలంగాణ ఆవిర్భావ దినోత్స వాన్ని గ్రామపంచాయతీ కార్యాల య ఆవరణలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామనాయకులు, యువత, గ్రామస్తులతో కలిసి స్కూల్ ఉపా ధ్యాయుడు మహేష్ జెండా ఆవిష్క రించి, మాట్లాడారు. ప్రత్యేక తెలం గాణ సాధన కోసం అమరులైన వా రి త్యాగాలు మరువలేనివని, అమ రుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చే ద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్త, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ డివిజన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 02:** సోమవారం రోజున 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని మెల్కోటే పార్క్ మరియు ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎక్స్ రోడ్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, అశోక్, నయీమ్, ప్రభాకర్, పూర్ణచందర్, గ్యాని, ప్రియరాజ్, గణేష్, అశ్విన్,సర్ఫరాజ్, ఓం ప్రకాష్, రమేష్, జోసెఫ్, బాలకృష్ణ, మహేష్, జైస్వాల్, శేఖర్,అజర్, జై కృష్ణ, జహీద్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతా చారి విగ్రహానికి నివాళి అర్పించిన యంగలి గోపి గౌడ్



**జనగామ, వెలుతురు, జూన్ 03 :** తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించిన గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక వేత్త యంగలి గోపి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాన యువతకు చిరస్థాయిగా ప్రేరణ. తెలంగాణకు ప్రత్యేక హెూదా కలిగించి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు జరిగిన ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ అమరులకు వందనాలు – వారి త్యాగాలను నిత్యం స్మరిస్తూ, నూతన తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి అడుగూ పునాదిగా మారాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో మిస్ మేనేజ్మెంట్ చేస్తే ఊరుకోను

- ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా పేద వాళ్లకు ఉపయోగపడే విదంగా ఖర్చు చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మునుగోడు వెలుతురు జూన్ 02:** మునుగోడు మండలంలోని చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని అన్నారు... ఇందిరమ్మ ఇల్లుల మంజూరులో, నిర్మాణంలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోనని అన్నారు... చీకటి మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన 21 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు... అనంతరం కొంపెల్లి గ్రామంలో భూమి పూజ చేసి ఆ గ్రామ లబ్ధిదారులకు కూడా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణ ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, ఇన్చార్జి ఎమ్మార్వో నరేష్, ఎంపీ ఓ స్వరూప, గృహ నిర్మాణ శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## పారిశ్రామిక వర్గాలకు కొమ్ముకాస్తున్న ద బిజెపి ప్రభుత్వాలను గదే దించాలి

### *తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కృషి చేయాలి: ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం*



**గట్టుప్పల వెలుతురు జూన్ 02:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల కొమ్ముకాస్తూ శ్రామిక వర్గాలను అణగదొక్కే కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను తుదముట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు సోమవారం సిపిఐ గట్టుప్పల 2 వ మండల మహాసభ వెల్మకనె గ్రామంలో మాదగాని యాదయ్య ప్రగాణంలో నిర్వహించగా మహాసభకు కారింగు శ్రీను అధ్యక్షత వహించారు 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలతో ప్రజాధనం దోచుకు తిన్నారని ఆరోపించారు కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ దోషిగా నిలబడడం సిగ్గుచేటు అన్నారు ప్రజలను పక్కదో పట్టించే ప్రకటనలతో కేసిఆర్ కవిత డ్రామాలాడుతున్నారని ఆరోపించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిష్పక్షపాతంగా అమలు పరచాలని కోరారు సంక్షేమ పథకాల అమలులో అధికారులు అక్రమాలకు తావివ్వకుండా చూడాల్సిన బాధ్యత అని అన్నారు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రాజీవ్ యువ వికాస్ తదితర పథకాల అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారు వెంకటేశ్వర్లు నలపరాజు రామలింగయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు బి లాలయ్య చాపల శ్రీనివాస్ గట్టుపల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చలం పాండురంగారావు జగన్ ఏఐవైఎఫ్ నాయకులు గడ్డం నవీన్ కట్ట దశరథ రాపోలు సత్తయ్య ధనంజయ కందాల ముత్యం దెందే నరసింహా హైదరాజ లక్ష్మయ్య మాధగోని యాదయ్య మాధగోని యాదయ్య రావుల లక్ష్మయ్య వల్ల పెంటయ్య కందాల నాగరాజు షేక్ బషీర్ కందాల శ్రీశైలం బాల లింగయ్య తోటి రాజు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఆరంభం

**హైదరాబాద్, వెలుతురు జూన్ 2:** ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ హైదరాబాద్ జిల్లాల్లో సోమవారం రోజున హమాలీ బస్తీ టీబీ యూనిట్, సికింద్రాబాద్లో డాక్టర్ జె. వెంకటి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DMHO) ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించబడింది. జాతీయ టీబీ నిరూలన కార్యక్రమం (NTEP)లో భాగమైన ఈ చొరవ, 2030 సుస్థిర అభివృద్ధి లక్షణ (SDG) కంటే ఐదు సంవత్సరాల ముందు, 2025 నాటికి భారతదేశాన్నిటీబీ రహితంగా మారాలనే భారత ప్రభుత్వ లక్షణతో సమనయం చేస్తుంది. ప్రముఖ ఆరోగ్య





అధికారులు, సమాజ సేవకులు మరియు స్థానిక నాయకులు హాజరైన ఈ ప్రారంభ కార్యక్రమం, హైదరాబాద్లో టీబీ నిరూలన ప్రయత్నాలను తర్వతగతిన ముందుకు తీసుకెళ్లడానికి, ముందస్తు గుర్తింపు, ఉచిత చికిత్స మరియు సమాజ సమీకరణ దార్వా ఒక ముఖమైన దశను సూచిస్తుంది. డాక్టర్ జె. వెంకటి ఇలా అన్నారు, హైదరాబాద్ నవీన రోగ నిర్ధారణ, సమాజ మద్దతు మరియు అవగాహన కార్యక్రమాల దార్వా టీబీని నిరూలన చేయడానికి కట్టుబడి ఉంది. లక్షణాలను ముందస్తుగా గుర్తించడం సకాలంలో చికిత్స మరియు ప్రాణాలను కాపాడడానికి కీలకం.

ట్యూబర్క్యులోసిస్ (టీబీ) యొక్క సాధారణ లక్షణాలు:
పౌరులు తమకు లేదా వారి ప్రియమైనవారికి ఈ క్రింది లక్షణాలు కనిపిస్తే వైద్యసలహా తీసుకోవాలని కోరబడ్డారు:

1. రెండు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగే నిరంతర దగ్గు
2. రక్తం లేదా శ్లేష్మంతో దగ్గు
3. శాస్వ తీసుకునేటపుడు లేదా దగ్గినపుడు ఛాతీ నొప్పిలేదా అసౌకర్యం
4. వివరించలేని బరువు తగ్గడం
5. అలసట లేదా బలహీనత
6. సాయంత్రాల్లో జ్వరం
7. రాత్రిపూట చెమటలు
8. ఆకలి లేకపోవడం
9. శాస్వ ఆడకపోవడం
10. గొంతు వద్ద ఉన్న శోషరస గ్రంథుల వాపు

ప్రధాన పాల్గొనేవారు:
కార్యక్రమంలో ఈ క్రింది వారు హాజరయారు:

డాక్టర్ జె. వెంకటి, DMHO, ప్రారంభానికి నాయకత్వ వహించారు.

డాక్టర్ చలదేవి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి (DTCO), టీబీ నిర్మలన వ్యూహాలను పరవేక్షిస్తునారు.

డాక్టర్ శ్రీకాంత్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (SPHO), ప్రజారోగ్య ప్రయత్నాలను సమన్వయం చేస్తునారు.

డాక్టర్ సాయిబాబు, SPHO, కారక్రమ అమలుకు మద్దతు ఇస్తున్నారు.

డాక్టర్ మహేష్, WHO కనట్టెంట్, సాంకేతిక నైపున్యాన్ని అందిస్తున్నారు.

డాక్టర్ సరిత, టీబీ మెడికల్ ఆఫీసర్ (TB MO), టీబీ యూనిట్ కార్యక్రలాపాలను నిర్వహిస్తున్నారు.

అర్యన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHCs) మరియు బస్తీ దవాఖానాల మెడికల్ ఆఫీసర్లు, గ్రామీణ స్థాయిలో ఆరోగ్యసేవలను అందిస్తున్నారు.

రాష్ట్రీయ బాల సాస్త కార్యక్రమం (RBSK) బృందం, పీడియాట్రిక్ టీవీ స్క్రీనింగ్గై దృష్టి సారిస్తోంది.

సికింద్రాబాద్ మరియు లాలాపేట్ టీబీ యూనిట్ బృందాలు, స్థానిక కేసు గుర్తింపు మరియు చికిత్సను ప్రోత్సహిస్తునాయి.

సహాయ నర్సు మిడ్రెవ్స్, (JANMs) మరియు అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్టు (ASHAS), ఇంటింటి అవగాహన మరియు స్క్రీనింగ్ నిర్వహిస్తునారు.

స్థానిక నాయకులు మరియు NGO భాగసాములు, నీ-క్షయ్ మిత్రలుగా సమాజ సమీకరణ మరియు మద్దతును పెంపొందిస్తునారు.

హైదరాబాద్లో కార్యక్రమం యొక్క ముఖ్యహైలైట్స్

మెరుగైన రోగ నిర్ధారణ : CBNAAT, TrueNat, మరియు మొబైల్ ఎక్రే యూనిట్ల వంటి అధునాతన సాధనాల ద్వారా అధిక-ప్రమాద సమూహాలను లక్ష్యంగా చేసుకొని, ముందస్తు మరియు ఖచిత్రమైన టీబీ గుర్తింపు.

నీ-క్షయ్ మిత్ర చొరవ: వ్యక్తులు, NGOలు మరియు కార్పొరేట్ సంస్థలను టీబీ రోగులను దత్తత తీసుకోవడానికి ప్రోతహించడం, చికిత్స ఫలితాలను మెరుగుపరచడానికి పోషక మరియు వృత్తి మద్దతు అందించడం.

సమాజ సమీకరణ: టీబీ లక్షణాలు, నివారణ మరియు ఉచిత చికిత్స సౌకర్యాల గురించి సమాజాన్ని అవగతం చేయడానికి అవగాహన కార్యక్రమాలు మరియు నీ-క్షయ్ శివిర్లు.

ఆర్థిక మద్దతు: నీ-క్షయ్ పోషణ యోజన కింద టీబీ రోగులకు నెలకు ?1000 డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సర్ (DBT) ద్వారా పోషక మద్దతు.

హైదరాబాద్ జిల్లా ఆరోగ్యశాఖ, నీ-క్షయ్ పోర్టల్ ద్వారా టీబీ రోగుల రియల్-టైమ్ ట్రాకింగ్ మరియు చికిత్స పరభేక్షణను ఉపయోగిస్తోంది. ఈ కార్యక్రమం ఇంటింటి స్క్రీనింగ్ మరియు మొబైల్ హెల్త్ యూనిట్ల ద్వారా హాని కలిగిన జనాభాకు చేరుకోవడానికి చురుకైన కేసు గుర్తింపును కలిగి ఉంది.

డాక్టర్ వెంకటి, పౌరులను నీ-క్షయ్ మిత్రలుగా చేరమని మరియు టీబీ రహిత హైదరాబాద్ దృష్టిని సమర్థించమని కోరారు. మరిన్ని వివరాల కోసం, లక్షణాలను నివేదించడానికి లేదా సహకరించడానికి, టీబీ
హెల్పెన్ను సంప్రదించండి: 1800-11-6666 లేదా thein-dia.gov.inని సందర్శించండి.

సంప్రదింపు: డాక్టర్ చలదేవి దేవులపల్లి జిల్లా టీబీ నియంత్రణ అధికారి, హైదరాబాద్ మెయిల్: dtot-shyd@rntcp.org, ఫోన్: 9866415498

# ప్రతిభకు పట్టం కట్టిన సిరిసిల్ల జిల్లా గోపా కమిటీ

- రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్



**సిరిసిల్ల జిల్లా వెలుతురు జూన్ 02:** సోమవారం రోజున ఉదయం 10 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 10వ తరగతి,ఇంటర్ మీడియేట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్ధిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులను జిల్లా లోని వేములవాడ గౌడ భవనం లో ఏర్పాటు చేసి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ విశిష్ట అతిథిగా హాజరై




ప్రసింగిస్తూ ఆకాశాన్ని అంటే తాటి చెట్టు ఎక్కే దైర్యం కేవలం గౌడ్ లకే ఉంది, కాబట్టి గౌడ బిడ్డగా మనం తలచుకొంటే సాధించలేనిది ఏది లేదు అని విద్యార్థులకు ధైర్యాన్ని కలిగిస్తూనే, ఈ నాడు మిమ్మల్ని సన్మానించడం అనేది మీకు ఇచ్చే ఒక ప్రోత్సాహం మాత్రమే కాబట్టి మీరు ఒక 20 సంవత్సరాలు కొంచెం కష్టపడి చదివితే మీగతా మీ జీవితం అంతా ఆనందదాయకం అని విద్యార్థులను ప్రోత్సహిస్తూనే ఎలాంటి ఆధారం లేని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కోటనే కొట్టాలి అనే గొప్ప సంకల్పం తో పోరిడి రాజై గోల్కొండ కోటకు చక్రవర్తి అయ్యారు. అలాగే మీరు మీ సంకల్పం తో పోరాడితే సాదించలేనిది ఏమి లేదు అని విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్దులకు ధైర్యాన్ని కలిగిస్తూనే గోపాలో చదువుకున్న ప్రతీ ఉద్యోగి, ప్రొఫెషనల్ కోర్సులు చేసినవారు, పాత్రికేయులు, సంస్థలు నిర్మాణం చేసినవారు సభ్యులు గా ఉన్నారు, నిరంతరంగా సభ్యులు గా చేరుతున్నారని వివరించారు. అలాంటి వారు ఇప్పటి వరకు చేరని వారు ఎవరైనా ఉంటే వెంటనే సభ్యులు గా చేరాలని కోరడమైనది. గోపాలో ఎక్కువగా మేధావి వర్గం ఉంది కాబట్టి మీకు కావలసిన పూర్తి సమాచారాన్ని గోపా అందిస్తుంది అని వివరించారు.
చదువు యొక్క గొప్పతనాన్ని కీర్తిస్తూ
చదువువెందుకంటే: సంస్కారం పెంచుకోవడానికి!
చదువువెందుకంటే: జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి!
చదువువెందుకంటే: మనోధైర్యం పెంపొందించుకోవడానికి!
చదువువెందుకంటే: ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవడానికి!
చదువువెందుకంటే: అభివృద్ధి సాధించడానికి అని వివరిస్తూ అందరిలో చదువు గురించి ప్రేరణ కలిగించారు. గోపా అనేది ఒక గొప్ప వేదికగా మనమంతా మల్లి మల్లి కలుసుకోవడానికి, కలిసి గౌరవంగా మాట్లాడుకోవడానికి ఒక మంచి వేదిక కాబట్టి మేము ఎప్పుడూ మీతోనే ఉంటాం మీ కోసం ఎప్పుడూ ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి సర్వదా మీతోనే అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి సబాధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ వ్యవహరించారు. గోపా రాష్ట్ర కమిటీ తరపున ఉపాధ్యక్షులు ముద్ద గౌని రామ్ మోహన్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు:యల్మకంటి మీరయ్య గౌడ్, మ్రి పెల్లి కల్యాణ్ చక్రవర్తి గౌడ్, సిరిసిల్ల జిల్లా కమిటీ తరపున ప్రధాన కార్యదర్శి వికుర్తి లక్ష్మి నారాయణ గౌడ్,



కోశాధికారి పదిరే బాలా గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , తీగల మల్లికార్జున్ గౌడ్, బుర్ర క్రిష్ణ ప్రసాద్ గౌడ్, తాళ్లపల్లి అంజా గౌడ్, పాముల దేవయ్య గౌడ్, పులి రాజు గౌడ్, సంయుక్త కార్యదర్శులు: వికుర్తి అంజయ్య గౌడ్, పులి రాంగోపాల్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు దూలం అంజయ్య గౌడ్ , జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాగుల స్వప్న గౌడ్, వేములవాడ పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్ జడ్జి నాగుల శంకరయ్య గౌడ్, న్యాయవాది నేరేళ్ల తీరుమల గౌడ్ లు పాల్గొన్నారు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారిలో 10 వ తరగతి కి చెందిన 48 మంది , ఇంటర్ మీడియేట్ 18 మంది విద్యార్థులు ప్రతిభా పురస్కార అవార్డులు అందుకొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లపై ప్రమాదకరంగా వున్న గుంతలను వెంటనే పూడ్చాలి

- రోడ్డు భద్రత ముఖ్యం, అన్ని రోడ్లు మోటారబుల్ కండిషన్స్ లో ఉండాలి
- గ్రామపంచాయతీ, అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల లొకేషన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి
- పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు జూన్ 02:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న రోడ్ల పనులపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న పనుల అభివృద్ధి, మంజూరైన పనులు ఏ దశలో ఉన్నాయి, రోడ్డు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయా లేదా.? పనులు చేపడుతున్న ఏజెన్సీలు సకాలంలో పూర్తి చేస్తున్నారా లేదా? పంచాయతీరాజ్ నుండి రోడ్లు మరియు భవనాల శాఖకు బదిలీ అయిన రోడ్ల వివరాలు... 3.75 మీటర్లు వెడల్పు ఉన్న 43 పంచాయతీరాజ్ రోడ్లను 5.5 మీటర్లుగా మార్చిన తరువాత వాటి స్టేటస్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భవనాల స్టేటస్ లాంటి మరికొన్ని విషయాలు ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు.... ప్రస్తుతం మనుగడలో ఉన్న పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసేలా ఏజెన్సీ లతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు... మంజూరై టెండర్ ప్రక్రియ లో ఉన్న పనులకు వెంటనే ఏజెన్సీలను సెలెక్ట్ చేసి పనులు మొదలు పెట్టాలన్నారు.. తక్షణమే చేయాల్సిన పనులకు సంబంధించి రోడ్లపై ఏర్పడిన గుంతలు చాలా ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని పూడ్చి ప్రతి రోడ్డు మోట్రబుల్ కండిషన్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు ... రోడ్డుకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ కు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి నిధులు మంజూరు చేయిస్తానని ఆ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు... నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పనులవారీగా సమీక్ష చేసి వాటి స్టేటస్ ని తెలుసుకున్నారు... ఈ సమీక్ష సమావేశంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...





*తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ లో అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరేడ్లో పాల్గొన్నారు. వేదికపై జిల్లా కలెక్టర్ , ఎస్పీ లు ఇలా త్రిపాఠి శరత్ చంద్ర పవార్ గార్లు తదితరులు పాల్గొన్నారు.*

నల్లగొండ వెలుతురు జూన్ 02:

# రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది

- వ్యవసాయం బాగుండాలంటే మొదట నీరు ఉండాలి
- డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడానికి నీటిని తీసుకొస్తున్నాం
- మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండేలా సాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయం
- నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయండి
- ప్రతిచోట తనిఖీలు నిర్వహించండి, నకిలీ విత్తనాల విషయంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దు
- విత్తన సంచుల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మునుగోడు వెలుతురు జూన్ 02:**

మునుగోడు లోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను అందజేసారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని రైతుకు ఎంత చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు.. రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలోని శివన్న గూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే విషయంలో తాను చొరవ తీసుకుని 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని అన్నారు... అటు శివన్న గూడెం రిజర్వాయర్ నుండి ఇటు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండించే విధంగా నీరందించటమే ప్రధాన ధ్యేయమన్నారు... నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వాళ్ళని సహించబోమన్నారు.. వాళ్ళ లైసెన్సులు రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు... నకిలీ విత్తనాల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అసలు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు... ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఉచితంగా నాణ్యమైన విత్తన సంచులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి లతో పాటు మునుగోడు వ్యవసాయ శాఖ ఏడిఏ వేణుగోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, మునుగోడు వ్యవసాయ అధికారి పద్మజ లతో పాటు రైతులు పాల్గొన్నారు...

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే

**మునుగోడు వెలుతురు జూన్ 02:**





11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడులోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే ఈ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, పోలీసులు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముఖ్య నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన గౌరవ శాసనసభ్యులు... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరం అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలి. మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలి నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అందరం కలిసి పని చేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంకేతాన్ని ప్రజలకు పంపించాలి నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడు. స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరు ఈ క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించాము.. ఈ క్యాంపు కార్యాలయం నాది కాదు మీది. నియోజకవర్గ ప్రజలది.

# రాహుల్‌పై లేనిపోని విమర్శలు

- దేశభద్రతపై బిజెపి తీరు దారుణం
- మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి





**హైదరాబాద్,జూన్2( వెలుతురు):**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు– దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు–వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదఅని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

# దమ్ముంటే సస్పెండ్ చేయండి

- బిజెపిఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్, జూన్2(వెలుతురు):**



గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయండంటూ పార్టీ అధిష్టానానికి ఆయన సవాల్ విసిరారు. పార్టీ అధిష్టానం నోటీసులు జారీ చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజా సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ హద్దులను అతిక్రమించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకునేందుకు అటు– జాతీయ, ఇటు రాష్ట్ర పార్టీ నాయకత్వం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వినిపిస్తున్నారు. దీంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేందుకు జాతీయ నాయకత్వం సిద్ధమైంది. అందులోభాగంగా రాష్ట్ర నాయకత్వానికి కీలక సూచనలు చేసింది. దాంతో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు– తెలుస్తోంది. ఇదే విషయం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే రాజా సింగ్ సోమవారం కాస్తా ఘాటుగానే ప్రతిస్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడమేంటి.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంటూ పార్టీ అధిష్టానానికి సూటిగా సవాల్ విసిరారు.రాష్ట్రంలోని పలువురు సీనియర్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వం దృష్టికి రాష్ట్ర నాయకత్వం తీసుకు వెళ్లింది. దీంతో కేంద్ర నాయకత్వం రాజాసింగ్‌పై దృష్టి సారించింది. అందులోభాగంగా అతడికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు– సమాచారం.

# గో సంరక్షకులపై దాడులు దారుణం

- పోలీసులు దాడులు చేసిన వారికే వత్తాసు తగదు
- దాడికి గురైన రాజారంను పరామర్శించిన ఎంపి రఘునందన్

**సిద్దిపేట,జూన్2( వెలుతురు):**



హిందువుల మనోభావాలను గౌరవించాల్సిన ముస్లింలు గోవధ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో ఓ వర్గం చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న బజరంగ్‌దళ్ నాయకులు రాజారాంను ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బక్రీద్ పండుగ వచ్చినప్పుడు దాడులు, గోవధ చేయడం ఆనవాయితీగా మారిందని చెప్పారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు గౌరవిస్తున్న గోమాత విషయంలో వారు మానవత్వంతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంతసేపు మర్యాదగా ఉన్నప్పటికీ కావాలని కొంతమంది వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడటం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తుచేశారు. చట్టం ప్రకారం పోలీసులు వారి పని చేయాలని, ఒక వర్గానికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు సరిగా విధులు నిర్వహించక పోవడంతోనే హిందూ సంఘాల నాయకులు గోవులను రక్షిస్తున్నారని తెలిపారు. హిందువులను చైతన్య పరుస్తున్న రాజారాంపై భౌతిక దాడి చేసేందుకు కొంతమంది ప్రయత్నించారని మండిపడ్డారు. వారే ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఏమిటని... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం రాజారాంకు భద్రత కల్పించాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. గత ఏడాది మెదక్‌లో బక్రీద్ పండుగకు 25 మంది హిందువులను రిమాండ్ చేసిన సంఘటనను ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది వ్యక్తుల మీద భౌతిక దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# కెనరా బ్యాంక్‌లో భారీ చోరీ

- కుదువ పెట్టిన 59 కిలోల బంగారం మాయం

**బెంగళూరు,జూన్2( వెలుతురు):**

కర్ణాటకలో భారీ చోరీ జరిగింది. కుదువపెట్టిన బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలస్యంగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దీంతో ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. విజయపుర జిల్లాలోని మంగోలిలో ఉన్న కెనరా బ్యాంకు బ్రాంచిలో దొంగలు పడి 59 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజలు బ్యాంకు రుణాల కోసం తాకట్టు పెట్టిన బంగారం చోరీకి గురైనట్లు– విజయపుర ఎస్పీ మీడియాకు వెల్లడించారు. మే 26న కెనరా బ్యాంకు మేనేజర్ ఈ అంశంపై ఫిర్యాదు చేసినట్లు– తెలిపారు. మే 23న సాయంత్రం బ్యాంకు సిబ్బంది తాళం వేసి వెళ్లారు. ఆ మరుసటి రెండు రోజులు మే 24, 25 తేదీల్లో (నాలుగో శనివారం, ఆదివారం) బ్యాంకు మూసి ఉంది. అయితే, మే 26న బ్యాంకు గుమస్తా వచ్చి క్లీన్ చేసేందుకు తెరవగా.. షట్టర్ తాళం కట్ చేసి ఉన్నట్లు– గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించాక దొంగలు చొరబడినట్లు తేలింది. మొత్తంగా 59 కిలోల బంగారం చోరీకి గురైనట్లు– బ్యాంకు అధికారులు నిర్ధారించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఎనిమిది బృందాలను ఏర్పాటు– చేశామఅని ఎస్పీ వివరించారు. అయితే, చోరీ ఘటన మే 24, 25 తేదీల్లో రాత్రి జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితులను పట్టుకొని ఈ కేసును ఛేదిస్తామని పోలీసులు తెలిపారు.

# నార్వే చెస్ ఛాంపియన్‌లో గుకేశ్ ఘనవిజయం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ, చంద్రబాబు



**న్యూఢిల్లీ,జూన్2( వెలుతురు):**

నార్వే చెస్ ఛాంపియన్ షిప్ 2025లో ఘన విజయం సాధించిన తెలుగు తేజం గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు గుకేష్‌కు అఇనందనలు చెప్పారు. గుకేష్ అసాధారణ, అత్యుత్తమ విజయం సాధించినందుకు అభినందనలు.. అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభినందించారు. నార్వే చెస్ చాంపియన్ షిప్ 2025 పోటీ–6వ రౌండ్‌లో వరల్డ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై గుకేష్ విజయం అతని ప్రతిభ, అంకితభావాన్ని తెలియచెబుతుందని మోదీ అన్నారు. గుకేష్‌కు ఇలాంటి మరిన్ని అద్భుత విజయాలు సిద్ధించాలని కోరుకుంటు–న్నానని మోదీ ఆకాంక్షించారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా గుకేష్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై చారిత్రాత్మక విజయం సాధించిన గుకేష్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ అద్భుతమైన విజయం అతని ప్రతిభ, ప్రశాంతతను తెలియచేస్తుందని చంద్రబాబు అన్నారు. భారత చెస్ క్రీడారంగంలో గోకేష్ విజయం స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్‌లోని మన ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటు–ందని చెప్పారు. వాళ్లు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే దిశగా ప్రోత్సహిస్తూనే ఉంటామని చంద్రబాబు అన్నారు.

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు

*గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం*

*నంది అవార్డులను కూడా ఏపి పునరుద్ధరించాలి*

*నటుడు, నిర్మాత ఆర్ . నారాయణమూర్తి*




ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న –టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే.

అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ– సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

## తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక


మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.




# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

## ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు– సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.



## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ సందడి.. తారల తళుకులు!

మిస్ వరల్డ్ 2025 పోటీల ఫైనల్స్ హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా




ప్రారంభమయ్యాయి. నగరంలోని హైటెక్స్ వేదికగా జరుగుతున్న ఈ అందాల పోటీలు బాలీవుడ్ తారల ప్రత్యేక ప్రదర్శనలతో మరింత శోభను సంతరించుకున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కిరీటం కోసం ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన సౌందర్యరాశులు పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఈ పోటీల్లో భాగంగా ఇప్పటికే పలు దశల్లో తమ ప్రతిభను చాటుకున్న అందగత్తెల నుంచి 16 మంది క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరి నుంచి చివరి రౌండ్‌లో నలుగురిని ఎంపిక చేయనున్నారు. అమెరికా–కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా–ఓషియానా ఖండాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ నలుగురు ఫైనలిస్టులుగా నిలుస్తారు. ఈ నలుగురికి అడిగే చివరి ప్రశ్న, దానికి వారు ఇచ్చే సమాధానం ఆధారంగా న్యాయనిర్ణేతలు మిస్ వరల్డ్ 2025 విజేతను ప్రకటించనున్నారు. ఈ ఫైనల్ పోటీలకు న్యాయనిర్ణేతల బృందంలో ప్రముఖ నటుడు సోనూ సూద్, వ్యాపారవేత్త సుధారెడ్డి, 2014 మిస్ ఇంగ్లండ్ కెరీనా ఉన్నారు. మిస్ వరల్డ్ సంస్థ ఛైర్మన్ జూలియా మోర్లీ ఈ న్యాయనిర్ణేతల ప్యానెల్‌కు హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా, ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమ నుంచి ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా, నటి నమ్రత హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ



'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్–టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు– సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ– ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ–వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ–జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటుంది.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

## రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్



ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు– తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి –ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.

# చిరంజీవిని కలిసిన శేఖర్ కమ్ముల.. ఆసక్తికర పోస్ట్!

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. ఈ ప్రత్యేక సందర్భానికి సంబంధించిన ఫొటోలను, తన అనుభవాలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరిగిందని, ఈ క్షణాలు తనకెంతో ప్రత్యేకమని ఆయన పేర్కొన్నారు. చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని, ఆయన్ని తొలిసారి చూసినప్పటి జ్ఞాపకాలను శేఖర్ కమ్ముల గుర్తు చేసుకున్నారు. "నేను టీనేజీలో ఉన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవిని ఒకసారి దగ్గర నుంచి చూశాను. అప్పుడే, 'ఈయనతో సినిమా చేయాలి' అనే బలమైన కోరిక నాలో కలిగింది. ఇప్పుడు నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా మా బృందం ఒక వేడుక చేద్దామనుకోగానే నాకు వెంటనే గుర్తొచ్చిన వ్యక్తి చిరంజీవి గారే. కొన్ని తరాలకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి ఆయన. కలలను నమ్మి, వాటిని వెంబడిస్తే విజయం తప్పకుండా వరిస్తుందనే నమ్మకాన్ని కలిగించిన మహోన్నత వ్యక్తి ఆయన. నా ఈ 25 ఏళ్ల సినీ ప్రయాణాన్ని ఆయన సమక్షంలోనే జరుపుకోవాలనిపించింది. ఈ క్షణంలోనే కాదు.. నా టీనేజీ రోజుల నుంచి చిరంజీవి నా కళ్ల ముందు ఇలాగే ఉన్నారు" అంటూ శేఖర్ కమ్ముల తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన అభిమానులతో పంచుకున్నారు.





# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

మంగళవారం 3 జూన్ 2025


## ఉద్యమ వీరుకలు కోటి పురస్కారం

- పాశం యాదగిరి తదితరులకు అందచేత



**హైదరాబాద్, జూన్2( వెలుతురు):**
తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరపున వారి కుటు-ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

- 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం



**అమరావతి, జూన్2( వెలుతురు):**
రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ- గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

## ప్రజలు సుఖంగా ఉండడం బాబుకు ఇష్టం లేదు

- ఇంటింటికీ రేషన్ సరఫరా ఎత్తివేతపై కారుమూరి

**ఏలూరు, జూన్2( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండటం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. ఇంటికి వెళ్ళి రేషన్ అందించే పద్ధతి తీసేయడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ ది షిప్ ను స్టాక్ ది షిప్ గా మార్చేశారని రేషన్ బియ్యం కోసం వెళ్లి వృద్దురాలు మరణించిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. ఏడాది కాలంలో ఒక్కరినైనా రేషన్ వ్యాన్ నిర్వాహకులు అక్రమాలకూ పాల్పడ లేదని, ఏజెన్సీ లో రేషన్ బియ్యం కోసం గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ మంత్రి కారుమూరి పేర్కొన్నారు.అయితే, గెలిచిన వెంటనే ప్రగల్భాలు పలికిన మంత్రులు.. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వటం లేదని కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. డోర్ డెలివరీ వ్యాన్లను కొనసాగించాలి, ఆ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాతి, దీపావళి రెండింటిని మరచిపోయిన ప్రజలు.. జూన్ 4న వెన్నుపోటు- దినోత్సవం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

## దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

- కూటమి ఏడాది పాలనపై జగన్ పోస్ట్

**గుంటూరు, జూన్2( వెలుతురు):**



చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చుటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

## టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం
- సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



**విజయవాడ, జూన్2( వెలుతురు):**
టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలని, వారు వచ్చారా లేదా అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేశామని మంత్రి అనిత వెల్లడించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. సుజనా చౌదరి నియోజవకర్గంలోనూ అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు- చేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టు-కోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం అని చెప్పారు. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు- భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం అని మంత్రి అనిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు-చేయాలని లక్ష్యంగా పెట్టు-కున్నామనీ.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీ-మ్ కీలకంగా పనిచేస్తోందని, ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గిందని వివరించారు. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ సమావేశం అవుతారనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడంపై చర్చిస్తారు అని తెలిపారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. నెల రోజుల పాటు-కార్యక్రమాలు ఏర్పాటు- చేశామన్నారు. తమ పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది కాలంలో అందరూ గమనిస్తే.. ఎక్కడా హౌస్ అరెస్టులు లేవనీ, పరదాలు కట్టడం లేదనీ, చెట్లు- కొట్టడం లేదనీ, ప్రజలను ఇబ్బంది పెట్టడం లేదనీ తెలిపారు. సిఎం వస్తున్నారని షాపులు మూయడం లేదనీ, మంత్రులు వస్తున్నారని ట్రాఫిక్ ఆపడం లేదనీ అన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనీ, వారిపై ఎంత ప్రెజర్ ఉన్నా కూడా ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరని పోలీస్ శాఖ నిరూపించిందని ప్రశంసించారు. పోలీసు, వైద్యులంటే 24 గంటలు పనిచేసే పరిస్థితి అని, అయితే వారికి కూడా సెలవులు ఇచ్చే విషయంలో ఇబ్బంది రాకుండా చూసుకుంటు-న్నామని మంత్రి వంగలపూడి.అనిత చెప్పారు.

## రాష్ట్రంలో నియంత పాలన

- ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు
- అక్రమ కేసులతో భయబ్రాంతులు సృష్టించే యత్నం
- రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీస్ వ్యవస్థ దుర్వినయోగం
- నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్టులు దారుణం
- నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల



**గుంటూరు, జూన్2( వెలుతురు):**
ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్టులు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్టులపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్దం చేయడం, దానికి అనుగుణంగా అరెస్టులు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్టులపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు-కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్‌ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు-ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు-వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేదని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటు-ంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. పులివెందులలో వైఎస్సార్‌సీపీ వారిపై ఇలాగే హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వెన్నుపోటు- దినం(÷ఎఃషషష ఉశప) పేరుతో శాంతియుతంగా నిరసనలు చేపడతామంటే ఈ ప్రభుత్వం భయపడుతోంది. వాటికి అనుమతులు ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఏడాది దుష్ట పాలనకు ప్రజల నుంచి వ్యక్తమయ్యే నిరసనలను అడ్డుకోలేరని సజ్జల స్పష్టం చేశారు.

## షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి

- ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్



**అమరావతి, జూన్2( వెలుతురు):**
రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసులు పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయక మన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ- డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com